


ఆ దుష్ట సంగీతాలాపనకు గాఢ నిద్రలోంచి ఉలిక్కిపడి లేచాను. రోజుకంటే ఈరోజు ఓ అరగంట ముందుగా లేచి తన సంగీత సాధన మొదలెట్టింది మండోదరి. ఆమె గొంతులో వర్షాకాలంలోని కప్పల బెకబెకలు, నిశరాత్రి కీకారణ్యంలోని కీచురాళ్ల రొదలు వినిపిస్తున్నాయి. ఇది ఈరోజు నుంచీ కాదు. గత మూడు నెలలుగా జరుగుతున్న కాండవదహనం.

మా ఇంటి ప్రక్క పోర్షను మల్లేశ్వరరావుకు అద్దెకిచ్చి మూడు నెలలయింది. పదేళ్లక్రితం రిటైరయిన వాణ్ణి నేను. పిల్లలిద్దరిలో ఒకడు అమెరికాలో, మరొకడు ఇంగ్లండులో సెటిలయిపోయారు. ఈ వయసులో వాళ్ళు పిలచినా మాతృదేశం వదలి వెళ్లలేక భార్య తోడుగా ఇండియాలోనే ఉండిపోయాను. అద్దెకిచ్చి సదరు అద్దెతో బ్రతకాల్సిన అవసరం లేకపోయినా తోడుకోసం, నా భార్య కాలక్షేపం కోసం ఇంటిలోని ఒకభాగం మల్లేశ్వరరావనే ఓ మతి చెడిన ఓ ప్రైవేటు కంపెనీ ఉద్యోగికి అద్దెకిచ్చాను.

మల్లేశ్వరరావుకి మతిచెడిన విషయం చేరిన వారం రోజుల తరువాత అతని భార్య నా భార్యకు చెబితే, నా భార్య నాకీ విషయం చెప్పింది. ఇంతకీ అతనికి మతి చెడడానికి కారణం వంద సంబంధాలు చూసినా తన ఏకైక ముద్దుల కుమార్తె మండోదరికి మనువు కాక పోవడం. అయినా అతనికి అంత పేరాశ పనికిరాదని నా నమ్మకం. ఎందుకంటే మండోదరిని చేసుకున్న ఎవడైనా ఆమె విశ్వరూపం చూసి జడుసుకుని చావాల్సిందే. అలా ఆమెను వితంతువుగా చేసేకంటే, పెళ్లికాని పిల్లలా నిత్యనూతనంగా చూసుకోవడమే నయం.

మండోదరికి పాతికేళ్లుంటాయి. నల్లగా, పొట్టిగా, లావుగా ఉంటుంది. వెడల్పయిన నోరు, నోట్లోంచి బయటికి వచ్చి ఎల్లప్పుడూ సన్‌బాత్ చేస్తున్నట్లు తెల్లగా మెరిసే పళ్లు. ఎలుకతోకలాంటి జానెడు జడ. గుడ్లగూబ దగ్గరనుంచి అరువు తెచ్చుకున్నట్లున్న కళ్లు, ముక్కు, మగ గొంతు. ఆమెనీ లోకంలో ఒక స్పెసిమన్‌గా నిలబెడుతాయి. అయితే అభినందించాల్సిన విషయం ఆమెలోని ఆత్మవిశ్వాసం. తానెప్పుడూ అనాకారిని కానని అనుకోవడం. ప్రపంచసుందరి యుక్తాముఖి

పోలికలు తనలో ఉన్నాయని అందరికీ చెప్పుకొని మరీ ఆనందించడం.

పాపము శమించుగాక. కాకిపిల్ల కాకికి ముద్దన్నట్లు తమ గారాల బిడ్డ మండోదరికి ఏ వరుడూ నచ్చడం లేదని మల్లేశ్వరరావు దంపతులు ప్రచారం చేసుకొంటుంటారు. 'అందానికి తోడు సంగీతం కూడా ఉండాలండీ నా బిడ్డకు' అంటూ ఆమెను సంగీత పాఠశాలలో కూడా చేర్పించాడు. ఇదే నాకు తీరని శాపంలా పరిణమించింది. ఉదయం ఆరుగంటలకు వాకింగ్ వెళ్లేవాడ్ని. ఇప్పుడు మండోదరి, భ్రష్ట సంగీత సాధన మూలంగా అయిదుగంటలకే లేచి పరుగులు పెట్టాల్సి వస్తోంది.

కాని ఈరోజు ఓ అరగంట ముందుగానే లేచి ఆమె సాధన మొదలు పెట్టడంతో బలవంతంగా బయటికి గెంటినట్లు ఇల్లొదిలి ఆ చీకట్లో నడచి, కూతవేటు దూరంలో మండోదరి సంగీతసాధన వినిపించని రామాలయంలో కూర్చున్నాను. చీకటిపొరలు విడిపోయేంతవరకూ నిశ్శబ్దంగా రామనామం జపంచేసి, తరువాత మార్నింగ్ వాక్‌కి బయలుదేరాను.

నేను వాకింగ్ నుంచి తిరిగొచ్చేసరికి నా భార్యతో చెబుతోంది మండోదరి. "సంగీతకళాశాలలో స్టూడెంట్లు, లెక్చరర్లు, ప్రిన్సిపాలు నా గానమాధుర్యాన్ని ఎంతగానో మెచ్చుకుంటారు మామ్మా. అపర సంగీత సరస్వతి ఈ భూమ్మీదికి వచ్చిపడిందని ఒకటే పొగడ్డం అనుకో"

తరువాత నన్ను చూసి "అరె. తాతయ్య కూడా వచ్చేశారే. తాతయ్యకు కూడా ఈ విషయం చెప్పెయ్యాలి" అంది.



"పరవాలేదమ్మా. నేనంతా విన్నాను. భగవంతుడి కటాక్షం నీకు ఉంది. ఏనాటికయినా నీవొక ప్రముఖ సంగీత విద్వాంసురాలివవుతావు" అంటూ దీవించాను.

"మీ ఆశీర్వాదం ఊరికేపోదు తాతయ్యా!" అంది నిజంగానే తానొక గొప్ప విద్వాంసురాలినని మురిసిపోతూ.

అలా ఈరోజు ఆమెనుంచి తప్పించుకొని బయటపడ్డాను.

ఇలా ప్రశాంతతకు అలవాటుపడిన నాకు, తన గానంతో అలజడి సృష్టించే మండోదరికి మౌనపోరాటం జరుగుతుండగా, ఆ ఉదయం ఓ విచిత్రమైన సంఘటన జరిగింది.

## మహామనిషి - మట్టి మనిషి

కొన్ని కొన్ని పనులు కొందరు మేధావులు ఎందుకు చేస్తారో అర్థంకాదు. అది ప్రపంచ వింతగానే మిగిలిపోతుంది.

అక్కినేని అంతటి మహానటుడు వజ్రోత్సవ చలనచిత్ర చరిత్ర గలిగిన హీరో. ప్లాటినమ్ జూబిలీ జరుపుకోనున్న హీరో... టీవీల్లో మొట్టమొదటి సారిగా నటిస్తున్నాడు. సంతోషమే!

అది ఎవరి డైరెక్షన్‌లో? ఖచ్చితంగా విశ్వనాథ్, రాఘవేంద్రరావు, బాపు అనుకుంటున్నారా? కాదు.

(డైరెక్టరెవరో మీకు తెలుసుగా!)

ఆరోజు ఉదయం తొమ్మిదిగంటల ప్రాంతంలో వరండాలో ఈజీచైర్‌లో కూర్చొని పేపరు చదువుకొంటున్నాను. ఇంతలో ఒక విచిత్రమైన వ్యక్తి గేటు తీసుకొని లోపలికి వచ్చాడు.

అతనికి సుమారు ఇరవై ఎనిమిదేళ్ళుంటాయి. సన్నగా, పొడవుగా, నల్లగా రివటలా ఉన్నాడు. సన్నగీరల బ్యాగీ పాంటు, లూజుగా ఉన్న బొమ్మల చొక్కా, టక్ చేసి ఉన్నాడు. నల్లగా, గుబురుగా పెరిగిన వెంట్రుకలు. కళ్ళకు నల్ల కూలింగ్ గ్లాసులు. భుజాన బ్యాగు తగిలించుకొని ఉన్నాడు. క్రాపు ముఖం మీద పడుతుంటే స్టైలుగా పక్కకు నెట్టుకుంటూ వచ్చాడు.


'ఎవరీ అపరిచితవ్యక్తి' అనుకొంటూండగానే, ఆ వ్యక్తి తన భుజాన వ్రేలాడుతున్న బ్యాగు ప్రక్కనపెట్టి, బోర్లాపడుకొని, సాష్టాంగ నమస్కారం పెడుతూ నా రెండు పాదాలు పట్టుకున్నాడు. అంతేగాక, "గ్రాండ్‌పా... నువ్వే నాకు దిక్కు" అన్నాడు.

నేను ఆశ్చర్యపోతూ, "అలా కూర్చోండి" అంటూ ఎదురు కుర్చీ చూపించాను మర్యాదగా.

అతనా కుర్చీలో కూర్చోకుండా క్రిందనే నా కాళ్లదగ్గర కూర్చొని ఒక ఉత్తరం అందించాడు. చించి చదివాను. అది ఒకప్పటి నా కొలీగ్ వీర్రాజు వ్రాసింది. రిటైరయ్యి రాజమండ్రిలో స్థిరనివాస మేర్పరచుకొని ఉన్నాడు. ఉత్తరం తెచ్చినవాడు తన మనవడని, వాడికి రాజమండ్రి నుంచి ఈ ఊరికి బదిలీ అయిందని వాడి బాగోగులు చూడు అని వ్రాశాడు.

ఉత్తరం చదవడం పూర్తి చేశానని తెలుసుకుని "నా పేరు మన్మథరావు గ్రాండ్‌పా..." అంటూ అనవసరంగా రాని కన్నీళ్లని తుడుచుకున్నాడు అనాథలా.

నేను అతనికి ధైర్యం చెప్పి, వరండాకి ఆనుకొని ఉన్న ముందు గదిలో ఉండమని చెప్పాను. ఎంతో



### డబ్బు అవసరమే

*లగాన్ చిత్రం తర్వాత బాలీవుడ్ ప్రొడ్యూసర్ల దృష్టి గ్రేసీమీద పడింది.*

*గ్రేసీ ఈ డిమాండ్‌ని తమాషాగా మార్చుకుంది. 'లగాన్' చిత్రంలో నేను చేసినంత గొప్పపాత్ర ఎలాగూ ఇవ్వలేరు...కనీసం డబ్బైనా ఇవ్వండి అంటోందట.*

*మళ్ళీ అమీర్‌ఖాన్ సినిమాలో చేస్తున్నారా? అంటే, లగాన్ థ్రిల్లింగ్ అలాగే మిగిలిపోవాలంటే ఆ అనుభవాన్ని అలాగే ఉంచడం మంచిది అంటోంది.*

*(అమీర్‌ఖాన్‌కి ఎవర్ని ఎప్పుడు ఎలా పట్టుకోవాలో బాగా తెలును.)*



సంతోషించాడు మన్మథరావు.

ఇంతలో మా సంభాషణ విని నా భార్య బయటికి వచ్చింది. మన్మథరావు వాసన పసిగట్టిన కుక్కలా ఎగిరిగంతేసి "అరె గ్రాండ్‌మానా, మహాలక్ష్మిలాగుంది. చనిపోయిన మా అమ్మమ్మ గుర్తుకొస్తోంది" అంటూ సాష్టాంగపడి ఆమె పాదాలు కళ్ళకద్దుకున్నాడు.

మురిసిపోయిన ఆమె, "చిరంజీవ... చిరంజీవ... సుఖీభవ... సుఖీభవ" అంటూ అప్పటివరకూ వంటకోసం బియ్యం చెరుగుతూ పిడికిట్లో పట్టుకొని ఉన్న బియ్యాన్ని అతని నెత్తిమీద చల్లింది.

మన్మథరావు నేలమీదనే కూర్చొని క్రిందపడ్డ బియ్యపు గింజలు ఏరుకొని కళ్ళద్దుకొని నోట్లో వేసుకున్నాడు.

"అదేమిటి నాయనా. అవి తింటావు" అంటూ నొచ్చుకుంది మా ఆవిడ.

"ఏంచేసేది గ్రాండ్‌మా. ఉదయం ట్రెయిన్‌లో ముఖం కడుక్కున్నాను. ఇప్పటివరకూ టిఫిన్ చేయలేదు" ఏడుపు ముఖం పెట్టుకొని అన్నాడు.

"అయ్యో. అలాగా నాయనా. స్నానం చేసిరా. నేను నీకు టిఫిన్ పెడతాను. అబ్బాయికి గది చూపించండి..." హడావుడిగా అంది మా ఆవిడ.

నా భార్య కూడా మన్మథరావు ప్రవర్తనకు ప్రసన్నం కావడం నాకు చాలా ఆనందంగా ఉంది.

ఫర్నీచరుతో ఉన్న గది మన్మథరావుకి బాగా నచ్చినట్లుంది. బ్యాగు టేబులు మీద పెట్టాడు. టేబులు మీదున్న లెదరు బ్యాగు కదులుతూ ఉంటే, "అదేమిటి? బ్యాగు దానికదే కదులుతోంది. అందులో ఏముంది నాయనా" అనడిగాను.

"అందులో ఒక ప్రాణి ఉంది గ్రాండ్‌పా. బ్రహ్మచారిని కదా తోడుకోసం" అంటూ బ్యాగ్ వైపు నడిచాడు. జిప్ లాగగానే బ్యాగులోంచి బయటకు దూకింది ఓ బాల మర్కటం.

"ఆయ్ జామ. గ్రాండ్‌పాకు నమస్కారం పెట్టు" అన్నాడు. అది నావైపు కళ్ళు చికిలించి చూసి, చేతులతో పొట్ట ఒకసారి గోక్కొని, రెండు చేతులూ నెత్తిమీద పెట్టుకొని నమస్కారం చేసింది.

"వాటీజ్ దిస్" అన్నాను ఆశ్చర్యంగా.

"ఇది 'జామ' అంటే జూనియర్ మన్మథరావు. ఇది నా పెంపుడు జంతువు. దీనివల్ల మీకేమీ ప్రమాదముండదు గ్రాండ్‌పా. ఎవరు ఏ పని చెప్పినా చేస్తుంది. గ్రాండ్‌మాకు అన్ని పనుల్లోనూ సాయం చేస్తుంది."

"నీకిదేం పిచ్చి మన్మధరావ్"

"పిచ్చిగాదు గ్రాండ్‌పా. ఒక మహత్తర కార్యం కోసం దీన్ని పెంచుతున్నాను. నేనొక అభ్యుదయ కవిని. డిక్టేట్ చేస్తే వ్రాసేవాళ్ళు కావాలి. దానికి జీతమిచ్చి వ్యక్తిని మెయిన్‌టెయిన్ చెయ్యడం చాలా కష్టం. దీన్ని పెంచుతున్నాను. ఈ మధ్యనే అక్షరాభ్యాసం కూడా చేయించాను. నా స్టైయిలే వేరు" అన్నాడు ముఖాన పడ్డ జుట్టును వెనక్కు నెట్టుకుంటూ.

"ఓరి. నీ పాపం కూలా' అనుకొని, "మరి దీని పోషణ భారం నాయనా" నా సందేహం బయటపెట్టాను.

"ఏముంది. జస్ట్ ఉదయం పూట గ్రాండ్‌మా మిగిలిపోయిన ఇడ్లీముక్కలో, చపాతీ ముక్కలో వేస్తే తిని ఊరుకుంటుంది. మామూలుగా ఆఫీసుకు వెళ్ళేప్పుడు ఏదో ఒక జామచెట్టుమీద నాక్‌గా వదిలేస్తుంటాను. తిరిగి వచ్చేప్పుడు కలెక్ట్ చేసుకొని బ్యాగ్‌లో పడేసుకొని వస్తుంటాను. ఇక్కడ మన ఇంట్లోనే జామ చెట్టు ఉంది కాబట్టి ఇప్పుడు ఆ ప్రాబ్లెమ్ కూడా లేదు" ఆనందంగా అన్నాడు మన్మథరావు.

"ఒరే నీపేరు మన్మథరావు కాదు. మర్కటరావు అంటే బాగుంటుంది. నీవొక సీనియర్ మర్కటరావువి. అదొక జూనియర్ మర్కటరావు' అనుకొని, "ముందు నువ్ స్నానం చేయి. నేను వెళ్తున్నా" అంటూ గదిలోంచి బయటపడ్డాను.

అరగంట తరువాత 'జామ' నెత్తుకొని నేరుగా డైనింగు హాల్లోకి వచ్చి కూర్చున్న మన్మథరావు, "గ్రాండ్‌మా... నేను టిఫిన్‌కి రెడీ" అన్నాడు.

"ఛీ..ఛీ... అదేమిటి కోతిపిల్ల. బయట పారెయ్యి" మన్మథరావు ఒళ్ళోని 'జామ'ను చూస్తూ పెద్దగా అరచింది నా భార్య.

మన్మథరావు అది చాలా తప్పన్నట్లు నోటికి అరచేయి అడ్డుపెట్టుకొని, తీసి, "గ్రాండ్‌మా 'జామ' చాలా మర్యాదగల వాడు. అలాంటి పని చేస్తే వాడు జీవితంలో మనల్ని క్షమించడు. మీకే ఇబ్బంది రాకుండా చూసే బాధ్యత నాది" అంటూ నాకు



చెప్పినట్లే దాని కథంతా మా ఆవిడకూ చెప్పాడు.

మా ఆవిడ టిఫిన్ వడ్డిస్తుంటే తను తింటూ, మధ్య మధ్యలో 'జామ'కూ తినిపించాడు. టిఫిను అయిన తరువాత, తాను మరుసటిరోజు ఉద్యోగంలో చేరతానని ఈరోజుకు రెస్టు తీసుకుంటానని చెప్పి వెళ్లిపోయాడు. వెళ్తూ వెళ్తూ తాను రేపట్నుంచి హోటల్లో తింటానని ఇష్టం లేని ముఖం పెట్టి చెప్పాడు.

"నాయనా నువ్వే రెండు పిడికెళ్లు తిన్నావు. నువ్వు తినే పిడికెడు మెతుకులకు హోటలెందుకు. మా ఇంట్లోనే తిను" అన్న భార్య మాటలు మన్మథరావుకి ఎంతో ఆనందాన్ని కలిగించాయి.

సీనియర్ మన్మథరావు గదిలోకి వెళ్లి విశ్రాంతి తీసుకొంటుంటే, 'జామ' మా ఇంటిముందున్న జామ చెట్టెక్కి రెస్టు తీసుకుంటోంది. అలా ఉంటే ఫరవాలేదు. ఆ సాయంత్రం అది చేసిన కొంటె పనే నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది.

ఆ సాయంత్రం అయిదు గంటలప్పుడు మండోదరి కేకలు విని వరండాలోకి వచ్చాను.

మండోదరి తల్లి మన్మథరావుని గద్దించి అడుగుతూ ఉంది. "ఈ రంగుల లుంగీ నీదే కదూ. మా బాత్‌రూమ్‌లోకి ఎలా వచ్చింది?"

"లుంగీ నాదే ఆంటీ. సాయంత్రం స్నానం చేసి వదిలేశాను. మీ బాత్‌రూములోకి ఎలా వచ్చిందో నాకు మాత్రం తెలియదు. ఉండండి ఇప్పుడే వస్తాను" అంటూ హడావుడిగా గదిలోకి వెళ్లిన మన్మథరావు, చేతిలో లంగాతో వచ్చాడు.

"చూడండి. ఇది మీదేనా. సాయంత్రం నేను నిద్రలేచి చూసేసరికి నా మంచం క్రింద ఉంది."

"ఇది నా కూతురు మండోదరిది. ఎలా నీ గదిలోకి వచ్చింది. ఇది మర్యాదస్తుల పనేనా" అంటూ మళ్లీ అరచింది మండోదరి తల్లి.

ఇంతలో లోపలనుంచి వచ్చిన మండోదరి, "అమ్మా, ఇదేంటే మన బాత్‌రూమ్‌లో ఉంది" అంటూ ఒక అండర్‌వేర్ ఎత్తి పట్టుకొని వచ్చింది. మన్మథరావుని చూస్తూనే మెలికలు తిరిగిపోయి, "ఛ" అంటూ ఆ అండర్‌వేర్ క్రింద వదిలేసింది.

"అయ్యో. ఇది నా అండర్‌వేర్. మీ బాత్‌రూమ్‌లోకి ఎందుకు వచ్చింది? నాకు సమాధానం కావాలి." ముఖం చిటమటలాడిస్తూ అడిగాడు మన్మథరావు.

పొరపాటు రెండు వైపులా ఉంది కాబట్టి ఇలాంటివి మళ్లీ జరగకుండా చూడమని ఇద్దరినీ హెచ్చరించాను. అంతటితో ఆ వివాదం ముగిసిపోయింది. తలెత్తి చూసిన నాకు చెట్ల కొమ్మల మధ్య నుంచి నన్నే చూస్తూ 'జామ' కిచకిచలాడడం కనిపించింది.

మరుసటిరోజు ఉదయం మార్నింగ్‌వాక్ నుండి వచ్చిన నాకు ఆ దృశ్యం అత్యంత ఆశ్చర్యాన్ని కలిగించింది. మండోదరి పోర్షను ముందు నిలబడి ఆమె తల్లితో మాట్లాడుతున్నాడు మన్మథరావు.

"ఆంటీ. మరేం అనుకోకు. ఉదయం మీ ఇంట్లో నుంచి నాకు గంధర్వగానం వినిపించింది. ఎక్కడ దొరుకుతుంది ఆ క్యాసెట్. చెప్పు ఆంటీ" అంటున్నాడు గోముగా.

తల్లికి వెనుకగా కొద్ది దూరంలో నిలబడి ఉన్న మండోదరి అయితే సరేసరి. తలవంచుకొని పైటకొంగు వ్రేలికి చుట్టుకొంటూ తెగ సిగ్గుపడిపోతోంది.

"మా ఇంట్లో టేప్‌రికార్డరే లేదు నాయనా. అది మా అమ్మాయి సంగీత సాధన" అంటూ ప్రక్కనే ఉన్న మండోదరిని చూపింది.

"అవునా" అంటూ బోలెడు ఆశ్చర్యాన్ని ప్రకటించిన మన్మథరావు, "ఎంత బాగుందండీ ఆ టోన్. ఎంతసేపు విన్నా ఇంకా ఇంకా వినాలనిపిస్తోంది" అంటూ తెగ పొగిడాడు.

మురిసిపోయిన మండోదరి, సిగ్గులమొగ్గవుతూ, "అమ్మా, వారిని రాత్రి భోజనానికి మనింటికి పిలువు. నా సంగీతం వినిపిస్తాను" అంది గారంగా.

ఆమె అభ్యర్థన మేరకు మండోదరి తల్లి మన్మథరావుని భోజనానికి పిలవడం, ఆ రాత్రి అతను భోజనానికి వెళ్లడం. చాలా సేపటి వరకూ సంగీతాలాపన, తరువాత పొద్దుపోయేంతవరకూ చర్చలూ జరిగాయి.

ఇలా ఇది ఒక్కరోజుతో పోలేదు. రోజూ దినచర్య అయిపోయింది. ఇంతేగాక 'జామ' మండోదరి ఇంటినుంచి మన్మథరావు గదికి తెచ్చే లంగా మడతల్లోనూ, అలాగే మన్మథరావు గదినుంచి తీసుకువెళ్లి మండోదరి ఇంట్లో వేసే లుంగీ పొరల్లోనూ యథేచ్ఛగా ప్రేమలేఖలు బట్వాడా అవుతున్నాయని నాకు చూచాయిగా తెలిసింది. అంతేగాక మండోదరి నా ముందు చాలాసార్లు మన్మథరావు కవిత్వాన్ని విపరీతంగా పొగిడి సిగ్గుపడిపోవడం నా అనుమానాన్ని ధృడపరిచింది.

ఇక లాభం లేదని నా స్నేహితుడు వీర్రాజుకు రాజమండ్రికి ఉత్తరం వ్రాశాను. మన్మథరావు ఒక అనాకారి ప్రేమలో పడ్డాడని మన చేయిదాటి పోతున్నాడని, వచ్చి రక్షించుకోమనేను. వీర్రాజు అర్జంటుగా ఊడిపడతాడనుకున్న నాకు నిదానంగా అతని ఉత్తరం రాలి పడింది. అందులోని సారాంశం. వాడిని చేసుకోవడానికి ఈ ఉభయగోదావరి జిల్లాలలో ఏ ఆడపిల్లా ముందుకు రాలేదు. అనాకారయినా మండోదరి ఆడపిల్లే కాబట్టి 'గంతకు తగ్గ బొంతని' నువ్వే పెద్దరికం తీసుకొని వాళ్లిద్దరికి ముడెయ్యి. వాళ్ల పెళ్లికి ముహూర్తం పెట్టి నాకు తెలియజేస్తే, పెళ్లికి రెండు రోజులు ముందుగా వస్తాను, అని వ్రాశాడు.

ఉత్తరం చదివి దిక్కుతోచక తల పైకెత్తిన నాకు తోక వ్రేలాడేసి జామకాయను కొరుక్కుతింటూ నిక్కినిక్కి చూస్తూ దీనికంతటికీ కారణమయిన 'జామ' కనిపించింది. ❋

